క్లుప్తంగా

స్వచ్ఛ భారతావని సాధనకు కృషి

సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు



రేపల్లె: స్వచ్ఛ భారతావని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని కోర్టు పరిసరాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. పరిసరాల పరిరక్షణే లక్ష్యంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత ఉద్యమంలో పాలు పంచుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ నజీర్ బేగ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి నగదు చెక్కు అందజేత

రేపల్లె: ఆరోగ్యశ్రీ వర్తించని పేదలను ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదం చేస్తుందని ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. నిజాంపట్నంకు చెందిన చేబ్రోలు కరుణశ్రీకి సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.లక్ష నగదు చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు శనివారం ఆయన వ్యక్తిగత కార్యాలయంలో అందజేసి, మాట్లాడారు. పేదలకు బాసటగా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం



బాపట్ల అర్బన్: బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం సహకారంతో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నాలుగు రోజులు ఓరియంటేషన్ ప్రోగ్రాం గత నెల 26 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించారు. శనివారం యోగా శిక్షకురాలు డి.శైలజ విద్యార్థినులకు యోగా ఉపయోగాలను వివరించారు. సైకాలజిస్ట్ డాక్టర్ పి.సందీప్ విద్యార్థినులకు ఆలోచన విధానం, ప్లానింగ్, కష్టపడే విధానంపై పలు సూచనలు ఇచ్చారు. మాల్ టెక్ సొల్యూషన్ సీఈఓ కె.మధుకిరణ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ అంటే పాఠాలు నేర్చుకుంటే సరిపోదని, సొంతంగా పరిశోధనలు చేయాలని చెప్పారు. మెడిటేషన్ శిక్షకురాలు మానం మల్లేశ్వరి, ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఐ.హరిత, ఎస్అండ్‌హెచ్ విభాగాధిపతి ఒ. శ్రీదేవి, విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో అగ్ని ప్రమాదం

కొల్లూరు: గ్యాస్ సిలిండర్ లీకవడంతో అంగన్‌వాడీ కేంద్రంలో అగ్ని ప్రమాదం సంభవించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. తోకలవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్ విజయమ్మ విద్యార్థులకు వంట చేసేందుకు ఉప క్రమించింది. గ్యాస్ పొయ్యి అంటిస్తున్న క్రమంలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడి సామగ్రికి మంటలు ఎగబాకాయి. అంగన్‌వాడీ కేంద్రలో మంటలు వ్యాపించడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై కేంద్రంలో ఉన్న ఐదుగురు చిన్నారులను బయటకు తరలించడంతో పాటు, మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెనుప్రమాదం తొలగింది.

వలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

భట్టిప్రోలు: మండలంలో ఇద్దరు వలంటీర్లకు శనివరాం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి పెదపులివర్రు పంచాయతీ పరిధిలో కందుల నాగలక్ష్మి, భట్టిప్రోలు పంచాయతీ పరిధిలో కట్టుపల్లి శ్రీజకు నియామకం పత్రాలు అందజేశారు. ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి, సూపరింటెండెంట్ సీహెచ్ జలజ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


సోమేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు



బాపట్ల అర్బన్: పట్టణంలోని శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి, అమ్మవారి హుండీల రాబడిని లెక్కించారు. రూ.1,20,048ల నగదు, బంగారపు 1.250 గ్రాముల బంగారపు సూత్రం, 3.849 మిల్లి గ్రాములు ఉంగరం మొత్తం 5.99 గ్రాములు బంగారం భక్తులు సమర్పించారు. దేవదాయ ధర్మదాయక శాఖ బాపట్ల ఇన్‌స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు, గురుస్వామి కొట్టికం సుబ్బారావు, ధర్మకర్త వి.లక్ష్మణామూర్తి, కొత్రా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష

- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు
- సర్వేలో టోకెన్లు పొందిన వారికి వైద్య పరీక్షలు, మందులు పంపిణీ
- చికిత్స అవసరమైన వారిని హాస్పిటల్స్‌కు రెఫర్



చెన్నుపల్లివారిపాలెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు..

రేపల్లె రూరల్: మండలంలోని చెన్నుపల్లివారిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్వేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు 320 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి పానకాలరావు, ఎంపీడీవో శివపార్వతి, ఈఓపీఆర్డీ మల్లికార్జునరావు, గ్రామ సెక్రటరీ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ ఇన్‌చార్జి తోట రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

కోమలిలో 273 మందికి వైద్య పరీక్షలు

పిట్టలవానిపాలెం: మండలంలోని కోమలి గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ లీలాక్రాంత్, డాక్టర్ లోకేష్, ఆర్థోపెడిక్ వెంకటేశ్వర్లురెడ్డి టోకెన్లు పొందిన రోగులు 273 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారి మందులు అందజేసి, వైద్య సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి పాల్గొని, వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. డీఎల్‌డీఓ సువార్త, ఎంపీడీఓ శేషమాంబ, తహసీల్దారు కవిత, గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి, ఈఓపీఆర్డీ పద్మజ పాల్గొన్నారు.

కోటినే పురంలో..

కోనేటిపురం(భట్టిప్రోలు): మండలం కోనేటిపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ మోర్ల వెంకటేశ్వరమ్మ ప్రారంభించారు. వైద్యులు సీహెచ్ రామలక్ష్మి, ఎ. శ్రీనివాసరావు, కరుణాకర్, రాజేశ్వరి, కంటి వైద్య నిపుణురాలు అరుణరాణి(పీఎంవోఏ)లు వైద్య సేవలు అందించారు. ప్రజా ప్రతినిధులు జగనన్న ఆరోగ్య సురక్ష ఫోల్డర్లు బ్యాగ్‌లు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, మండల ప్రత్యేక అధికారి ఎం. హనుమంతరావు, తహసీల్దారు డి. వెంకటేశ్వరరావు, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ గోవర్ధనగిరి చినబుజ్జి, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కారంకివారిపాలెంలో...

నగరం: మండలంలోని ధూళిపూడి పీహెచ్‌సీ పరిధిలోని కారంకివారిపాలెంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ప్రారంభించి మాట్లాడారు. వైద్యశిబిరంలో 408 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ డాక్టర్లు భవానీశ్రీ, దుర్గాప్రసాద్ నజీల్లా వర్వీన్, సీహెచ్‌వో బాబురావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతవరంలో..

కొల్లూరు : మండలంలోని అనంతవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు మాట్లాడుతూ శిబిరంలో 264 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యుడు షేక్ బాజి, కొల్లూరు పీహెచ్‌సీ వైద్యురాలు ఎస్ సుష్మసుశాన్, ఆర్ఐ త్రివేణి, ఈఓపీఆర్డీ రవిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ శ్రీకృష్ణయ్య



కోనేటిపురంలో హెల్త్ ప్రొఫైల్స్‌తో రోగులు



అనంతవరంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్యనారాయణరావు

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



చింతాయపాలెం మాట్లాడుతున్న డీపీవో డి.రాంబాబు

చింతాయపాలెం(కర్లపాలెం): రాష్ట్ర ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదని బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శనివారం చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ వైద్య శిబిరంలో మొత్తం నలుగురు డాక్టర్లు సుమారు 200ల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. డీపీవో మాట్లాడుతూ పేదవారికి వైద్యం ఆర్థికభారం కాకూడదని ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని చెప్పారు. వైద్య శిబిరం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, సర్పంచ్ కె.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మణరావు, తహసీల్దార్ జి.కేశవనారాయణ రావు, ఈవోపీఆర్డీ ఎలీషాబాబు, డాక్టర్లు జి.సాయి ప్రవీణ్, డాక్టర్ మౌనిక, డాక్టర్ రమ్య, డాక్టర్ సుహానాబేగం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షం

- ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు
- రేపల్లె పట్టణం 12వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం



మహిళకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎంపీ మోపిదేవి

రేపల్లె రూరల్: సంక్షేమ రథసారథి జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో శనివారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలను ఎటువంటి అవకతవకలు లేకుండా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా అందిస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతోందని ఎంపీ మోపిదేవి ఈ సందర్భంగా అన్నారు. పథకాలు అమలవుతున్న తీరును ప్రజలే ఆనందోత్సాహాలతో తెలుపుతుంటే మరోమారు ప్రజలు వైఎస్సార్ సీపీకే పట్టం కట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరలా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. వార్డులో 120 గృహాలను సందర్శించి, స్థానిక సమస్యలను ఎంపీ మోపిదేవి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కౌన్సిలర్ మీసాల మణిశ్రీ శ్రీనివాసరావు, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు, కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆధునీకరణ పనులకు శ్రీకారం

బేతపూడి పంచాయతీలో రూ.75లక్షల వ్యయంతో విద్యుత్ ఆధునీకరణ పనులను ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు శనివారం ప్రారంభించారు. భూమి పూజ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని ఎంపీ అన్నారు. 5 వేల జనాభా నిండిన గ్రామాల్లో తొలివిడతగా ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. రేపల్లె మండలంలో బేతపూడితో పాటు గంగడిపాలెం పంచాయతీ ఈ పథకానికి ఎంపిక అయ్యిందన్నారు. ఆయా గ్రామాల్లో సింగిల్ ఫేజ్‌లను తొలగించి త్రీ ఫేజ్ విద్యుత్‌ను సరఫరా చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏడీఈ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బంగారు ఆభరణాల ప్రదర్శన



ప్రదర్శనలో మాట్లాడుతున్న నిర్వాహకులు

రేపల్లె: విజయవాడ, హైదరాబాద్ నగరాలలో బంగారు, వజ్రాభరణాల షోరూంలను దిగ్విజయంగా నడుపుతున్న వేగ జ్యూయలర్స్ ఆధ్వర్యంలో రేపల్లెలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్లో అక్టోబరు 1 వరకు నిర్వహించనున్న బంగారు ఆభరణాల ప్రదర్శన, అమ్మకాలను శనివారం ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు వనమా నవీన్, వనమా సుధాకర్ మాట్లాడుతూ మంగళ ప్రదమైన వేడుకలకు, వివాహాది శుభకార్యాలకు కావాల్సిన విశిష్ట ఆభరణాలను ఈ ప్రదర్శనలో ఉంచామని తెలిపారు. బంగారు ఆభరణాల మేకింగ్ చార్జీలపై 50శాతం తగ్గింపు, పోల్కి జ్యూయలరీపై మేకింగ్, వేస్టేజ్ చార్జీలు ఉండవని తెలిపారు. డైమండ్ జ్యూవెలరీ క్యారట్ రూ. 55,999లు మాత్రమేనన్నారు. దేశంలోని ప్రముఖ డిజైనర్స్ రూపొందించిన ఎన్నో రకాల ఆభరణాలను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచామని, ఆభరణాల ప్రియులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

పురపాలక సమావేశం ప్రశాంతం

- అజెండాలోని అన్ని అంశాలు ఆమోదం
- టీడీపీ కౌన్సిలర్లు నిరసన

తెనాలిఅర్బన్: పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. దీనిని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో శనివారం నిర్వహించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరశిస్తూ టీడీపీ కౌన్సిలర్‌లు ప్లకార్డులు, మూతికి నల్లరిబ్బన్‌లు కట్టుకుని సమావేశానికి హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే కౌన్సిల్‌కు సంబంధంలేని, రాజకీయ పార్టీలకు సంబంధించిన నిరసనలు ఇక్కడ చేయటం మంచి పద్ధతి కాదని ప్లకార్డులు బయట ఉంచాలని చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ సూచించారు. దానికి టీడీపీ కౌన్సిలర్‌లు అంగీకరించకుండా వాటిని ప్రదర్శిస్తు వచ్చారు. చైర్‌పర్సన్ ఎంత చెప్పినా వారు వినకపోవటంతో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ తాడిబోయిన రమేష్ లేచి కౌన్సిల్‌లో ఇలా ప్రవర్తించటం మంచి పద్ధతి కాదని సూచించారు. చైర్‌పర్సన్ సూచనలు పాటించాలని కోరారు. అప్పటికీ వినకపోవటంతో టీడీపీ కౌన్సిలర్‌లపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రతిపాదించారు. ఎంతసేపటికీ టీడీపీ కౌన్సిలర్‌లు వినకపోవటంతో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ మొఘల్ అహ్మద్ బేగ్ లేచి అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నామని తెలిపారు. దీనికి వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌లు అంగీకారం తెలపటంతో అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో వైస్ చైర్మన్‌లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, కమిషనర్ ఎం జశ్వంతరావు, ఎంతః నాగమల్లేశ్వరరావు, పలువురు కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి



కర్లపాలెం: డ్వాక్రా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని డీఆర్‌డీఏ, హెచ్ఆర్‌డీ, బాపట్ల ఏరియా కో–ఆర్డినేటర్ యు.సుబ్బారావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వీవోఏలకు, ఎంఎస్‌లకు సమైఖ్య సంఘాల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ సహకారంతో సంఘాల అధ్యక్షులకు, వీవోఏలకు సంస్థాగత నిర్మాణం, ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు నికర ఆదాయం వచ్చే కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏపీఎం శ్రీనివాసులరెడ్డి, డీఆర్‌డీఏ ఏఎల్‌సీ కె.గాంధీ, సీసీలు ఎస్.పూర్ణచంద్రరావు, శివకోటేశ్వరరావు, సోమేశ్వరి, వీవోఏలు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలాలు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

యడ్లపల్లి(వేమూరు): ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. చుండూరు మండలంలోని యడ్లపల్లి గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా 72 మంది లబ్ధిదారులకు ఇంటి స్థల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి నాగార్జున మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సర్పంచ్ షేక్ ముంతాజీ, ఎంపీపీ జాలాది రూబేను, ఉప సర్పంచ్ చావ సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లబోతు ప్రసన్నకుమారి, మండల కో–ఆప్షన్ మెంబరు పఠాన్ అబ్దుల్, బీసీ సెల్ అధ్యక్షుడు పల్లెపు వెంకటేశ్వర్లు, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు శోభారాణి, సర్పంచ్ ఉయ్యూరి అప్పిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అళ్ల రమణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు అన్నవరపరెడ్డి రఘురామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు గాదె శివరామ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి డాడ్జ్‌బాల్ పోటీలు

కొల్లూరు : రాష్ట్ర స్థాయి డాడ్జ్‌బాల్ చాంపియన్ షిప్ చిలుమూరు శ్రీరామ రూరల్ విద్యా సంస్థల క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర డాడ్జ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కొలసాని తులశీ విష్ణు ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం నుంచి జరగనున్న ఈ పోటీలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జట్లు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. పోటీలలో పాల్గొన్న జట్లలో ప్రతిభ కనబర్చిన ఆటగాళ్లను నవంబర్ నెలలో వారణాసిలో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేందుకు రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నట్లు ప్రకటించారు.

పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ



రేపల్లె: పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మునిసిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ అన్నారు. స్థానిక మునిసిపల్ సమావేశ మందిరంలో శనివారం మునిసిపల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి, మాట్లాడారు. ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు సహకారంతో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రోడ్లు, డ్రైయిన్‌లు నిర్మించి, పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని పంపిణీ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. అధికారులు ప్రజల నుంచి సమస్యలు వస్తే సత్వరమే స్పందించి వాటి పరిష్కార దిశగా పని చేయాలని సూచించారు. వార్డులలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో ప్రధాన రహదారుల వెంబడి పందులు, ఆవుల ఇతర మూగ జీవాలు సంచరిస్తుండటంతో ట్రాఫిక్ ఏర్పడుతోందన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాటిని బందెల దొడ్డికి లేదా దూరప్రాంతాలకు గాని తరలించటం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎజెండాలోని 18 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కమిషనర్ విజయసారధి, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

రాయితీపై చేప పిల్లలు

జంపని(వేమూరు): ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద పంచాయతీ చెరువులకు సబ్సిడీపై చేప పిల్లలు అందిస్తున్నట్లు దోనేపూడి మత్స్య సహాయకురాలు కె.రత్నకుమారి తెలిపారు. మండలంలోని జంపని గ్రామంలో ఫిషర్‌మెన్ సొసైటీ సభ్యులకు మూడో విడత మత్స్య సాగుబడి కార్యక్రమం శనివారం నిర్వహించారు. చేపల చెరువులకు 60శాతం, 40 శాతం సబ్సిడీపై చేప పిల్లలు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌బీ సీఐగా సూర్యనారాయణ



బాపట్లటౌన్: జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్‌బీ (స్పెషల్ బ్రాంచ్) సీఐ గా విధులు నిర్వర్తిస్తున్న ఎ. శ్రీనివాసరావును వీఆర్‌కు బదిలీ చేస్తూ శనివారం రేంజ్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంకొల్లు సీఐగా సూర్యనారాయణను ఇన్‌చార్జి ఎస్‌బీ సీఐగా నియమించారు. శనివారం సాయంత్రం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ఏపీలో వైద్య రంగానికి పెద్ద పీట

బాపట్ల అర్బన్: ప్రజా క్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి పెద్ద పీట వేశారని ఎంపీపీ హరిబాబు అన్నారు. కోన చాంబర్‌లో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడారు. పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి వైద్యం అందించిన ప్రభుత్వం ఎక్కడా లేదన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తూనే ఎప్పటికప్పుడు వారి యోగ క్షేమాలు తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలను అత్యాధునికంగా తీర్చిదిద్దుతున్న ఘనత స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతికే దక్కిందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్‌లు వి.డేవిడ్, చింతల రాజశేఖర్, ఇ.మాల్యాద్రి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చల్ల రామయ్య, పీవీ పాలెం సొసైటీ ప్రెసిడెంట్ ఎం.విజయ్ కుమార్ పాల్గొన్నారు.